నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 4 జనవరి 2024
THURSDAY, JANUARY 4, 2024
VIKARABAD
పేజీలు : 8
PAGES



## ముంచెత్తిన మంచు..

కొన్ని రోజులుగా జిల్లాలో చాలా గ్రామాలను మంచు ముంచెత్తుతున్నది. బుధ వారం చేవెళ్లలో దట్టమైన పొగమంచు కురువడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలు దాటినా మంచు వీడకపోవడంతో వాహనదారులు లైట్లు వేసు కుని రాకపోకలు సాగించారు.

–చేవెళ్ల టౌన్, జనవరి 3

# సగానికి తక్కువే..

గతేడాదితో పోలిస్తే తగ్గిన వరి ధాన్యం కొనుగోళ్లు

7లో..



గత వానకాలంలో 20,409 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

ఈసారి ఇప్పటివరకు 9,101 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు

ఈ సీజన్‌కు సంబంధించి దాదాపు పూర్తయిన ధాన్యం సేకరణ

**ఈ ఏడాది వానకాలం ధాన్యం కొనుగోళ్లు తగ్గాయి.** గతేడాదితో పోలిస్తే సగం కన్నా తక్కువగానే ప్రభుత్వం కొనుగోలు చేసింది. రంగారెడ్డి జిల్లాలో ఈ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తవ్వగా.. ఇప్పటివరకు కేవలం 1,502 మంది రైతుల నుంచి 9,101 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే అధికారులు రైతుల నుంచి సేకరించారు. కాగా, గతేడాది వానకాలం సీజన్‌లో కేసీఆర్ సర్కార్ 20,409 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసింది. ఈసారి వడ్ల కొనుగోళ్లు జరుగుతాయా.. లేదా? అన్న సందేహంతో రైతులు ముందుగానే దళారులు, వ్యాపారులకు అమ్ముకోవడం, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర కంటే సన్న రకానికి బయటి మార్కెట్‌లో ఎక్కువ ధర లభించడం, దళారులు కల్లాల వద్దకే వెళ్లి ధాన్యం సేకరించడం వంటివి ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు తగ్గడానికి కారణంగా తెలుస్తున్నది. ఈసారి వానకాలంలో 1,32,169 ఎకరాల్లో వరి సాగవ్వగా.. 87వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేశారు. కానీ.. అనూహ్యంగా వారి అంచనాలు తలకిందులయ్యాయి.

-రంగారెడ్డి, జనవరి 3(నమస్తే తెలంగాణ)

# లక్ష్యానికి చేరువగా..







**వికారాబాద్ జిల్లాలో** స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) మహిళలు ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు. ప్రభుత్వం అందించిన రుణాలతో స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా బలోపేతమవుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 10375 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.463.17కోట్లు రుణాలుగా ఇవ్వాలని అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటివరకు రూ.386.88కోట్లు రుణాలు పంపిణీ చేశారు. అంటే టార్గెట్‌లో 83.53 శాతం రుణాలను ఎస్‌హెచ్‌జీలకు అందించి లక్ష్యానికి చేరువలో ఉన్నారు.

–పరిగి, జనవరి 3

8

ఎస్‌హెచ్‌జీలకు రూ.386.88కోట్ల రుణాలు అందజేత

బ్యాంకు లింకేజీ కింద ఈ ఏడాది టార్గెట్ రూ.463.17కోట్లు..

83.53 శాతం పంపిణీ చేసిన జిల్లా యంత్రాంగం

వికారాబాద్ జిల్లాలో 10375 స్వయం సహాయక సంఘాలు

## రంగారెడ్డి కలెక్టర్‌గా శశాంక



ఇబ్రహీంపట్నం, జనవరి 3 : రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా శశాంక (2013 బ్యాచ్ ఐఏఎస్)ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్‌జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న శశాంకను రంగారెడ్డికి బదిలీ చేశారు. గత నెలరోజుల్లో ముగ్గురు కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఎన్నికలకు ముందు జిల్లా కలెక్టర్ హరీశ్‌ను ఎన్నికల కమిషన్ సూచనల మేరకు బదిలీ చేసి.. ఆయన స్థానంలో భారతిహోళికేరీని ప్రభుత్వం నియమించింది. ఆమెను కూడా బదిలీ చేయగా.. మేడ్చల్ కలెక్టర్‌గా ఉన్న గౌతమ్ పోట్రును పదిరోజుల క్రితం ఇన్‌చార్జి కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. తాజాగా రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయి కలెక్టర్‌గా శశాంకను ప్రభుత్వం నియమించింది.